కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలి

గోలేటి జీఎం కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న టీబీజీసీకేఎస్ నాయకులు

రెబ్బెన, డిసెంబర్ 27 : సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని తెలంగాణ బొగ్గు గనుల కాంట్రాక్టు కార్మికుల సంఘం(బీఆర్ఎస్, టీబీజీకేఎస్ అనుబంధం) బెల్లంపల్లి ఏరియా అధ్యక్షుడు అంబాల ఓదెలు డిమాండ్ చేశారు. బెల్లంపల్లి ఏరియా గోలేటిలోని జీఎం కార్యాలయం ఎదుట శుక్రవారం సాయంత్రం టీబీజీసీకేఎస్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అధికారులకు వినతిపత్రం అందించిన అనంతరం మాట్లాడారు. జీవో నంబర్ 22 అమలు చేసి, కనీస వేతనాలు పెంచి చెల్లించాలని, బెల్ట్ క్లీనింగ్, బ్లాస్టింగ్ కార్మికులకు సెమీ స్కిల్డ్ వేతనాలు అమలు చేయాలని, నర్సరీ కార్మికులను సింగరేణి కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ సెక్యూరిటీ గార్డు పనిస్థలాల్లో తగిన రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులున్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

భీమారంలో అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ శ్వేత

భీమారం, డిసెంబర్ 27 : సీసీ కెమెరాలను ప్రతి ఒక్కరూ ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ కే శ్వేత సూచించారు. భీమారం మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ప్రాంతంలో శుక్రవారం వర్తక వ్యాపారులకు సీసీ కెమెరాలపై అవగాహన కల్పించారు. ఇక్కడి దుకాణా సముదాయంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే దొంగతనాలను ఆరికట్టవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాపారుస్తులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

లక్షెట్టిపేట, డిసెంబర్ 27 : పట్టణంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో బాటనీ, జేఎల్ బోధించేందుకు అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రమాకళ్యాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ బాటనీ, జువాలజీతో పాటు, బీఈడీ అర్హత కలిగి ఉండాలని పేర్కొన్నారు. మహిళలకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని, ఆసక్తి గల అభ్యర్థులు 30వ తేదీ ఉదయం 10 గంటలకు నిజ ధ్రువీకరణ పత్రాలతో పాటు రెండు జతల జిరాక్స్ కాపీలు, రెండు పాస్‌ఫొటోలతో కళాశాలలో హాజరుకావాలని సూచించారు.

నేటి నుంచి టీజీబీ సేవలకు అంతరాయం

కోటపల్లి, డిసెంబర్ 27 : ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్‌ను తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లో విలీనం చేస్తున్నందున శనివారం నుంచి 31వ తేదీ వరకు టీజీబీ సేవల్లో అంతరాయం ఉంటుందని కోటపల్లి బ్రాంచ్ మేనేజర్ రాజేశ్ కుమార్ తెలిపారు. ఆన్‌లైన్, మొబైల్, ఇంటర్నెట్, యూపీఐ, ఏటీఎం బ్యాంకింగ్ సేవలు, ఖాతాదారుల సేవలు 28, 29, 30, 31 తేదీల్లో నిలిచిపోనున్నట్లు పేర్కొన్నారు. జనవరి 1 నుంచి యథావిధిగా సేవలు అందుతాయని, ఖాతాదారులు సహకరించాలని కోరారు.

ప్రభుత్వమే బాధ్యత వహించాలి

- విద్యార్థి మృతిపై సమాధానం చెప్పాలి
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌మార్
- వెంకటలక్ష్మి కుటుంబానికి పరామర్శ

బెజ్జూర్ : కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

బెజ్జూర్, డిసెంబర్ 27 : బెజ్జూర్ మండలం అందుగులగూడ గ్రామానికి చెందిన విద్యార్థిని వెంకటలక్ష్మి మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. బాధిత కుటుంబ సభ్యులను శుక్రవారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా అందుగులగూడలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురుకుల విద్యాయంలో సరైన వసతులు లేకపోవడంతోనే విద్యార్థులు మృత్యువాత పడుతున్నారన్నారు. వీటికి ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు చనిపోయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. వెంకటలక్ష్మి కుటుంబ సభ్యులకు కలెక్టర్, కాగజ్‌నగర్ సబ్‌కలెక్టర్ ఇచ్చిన హామీలను నెరవేరించాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని విద్యార్థుల మరణంపై ఓ కమిటీ ఏర్పాటు చేసి, విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేయాలన్నారు. బీఆర్ఎస్ నాయకులు కొండా రాంప్రసాద్, బూస సారయ్య, మహ్మద్ ఖాజా మోయినుద్దీన్, సలీం, దుర్గం తిరుపతి, రాజ్‌కుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నందిగూడ రైతులకు భరోసా..

కాగజ్‌నగర్, డిసెంబర్ 27: కాగజ్‌నగర్ మండలం నందిగూడ గ్రామ రైతులకు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ భరోసా కల్పించారు. కొన్ని నెలలుగా కొనసాగుతున్న అటవీ అధికారుల వేధింపులను గ్రామ రైతులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన స్పందించి జిల్లా అటవీ శాఖ అధికారులు, కలెక్టర్‌కు సమస్యను వివరించారు. అధికారులు సైతం సానుకూలంగా స్పందించారని, సమగ్ర విచారణ జరిపి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ లెండుగురే శ్యాంరావ్, తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక చైతన్యానికి ప్రతీక సింగరేణి

- సౌత్ ఇండియా డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రముఖ సినీ దర్శకుడు శంకర్

మందమర్రిలో సినీ దర్శకుడు శంకర్‌కు స్వాగతం పలుకుతున్న కళాకారులు

మందమర్రి, డిసెంబర్ 27: సింగరేణి కోల్‌బెల్ట్ ప్రాంతం సాంస్కృతిక చైతన్యానికి ప్రతీకగా నిలుస్తుందని సౌత్ ఇండియా డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రముఖ సినీ దర్శకుడు ఎన్ శంకర్ అన్నారు. మందమర్రి పట్టణంలోని దర్గాను దర్శించుకునేందుకు శుక్రవారం తన కుమారుడితో కలసి వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు తెలంగాణ ధూంధాం వ్యవస్థాపకుడు అంతడుపుల నాగరాజు, కళాకారులు ఘన స్వాగతం పలికారు. కేకే ఓసీ సమీపంలోని దర్గాను దర్శించుకొని గఫూర్‌బాబా పీరీలకు దట్టీలు కట్టి, మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం పూర్ణ కుంభంతో స్వాగతం పలికిన కళాకారులు శ్రీ వేంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం శంకర్‌కు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణలోని కోల్‌బెల్ట్ ప్రాంతం సబ్బండవర్గాలకు నిలయమన్నారు. సింగరేణి నేల ఎన్నో పోరాటాలకు స్ఫూర్తినిచ్చిందని, కవులు, కళాకారులు, రచయితకులకు ఈ ప్రాంతం పెట్టిన పేరని పేర్కొన్నారు. జై బోలో తెలంగాణ సినిమా పాట చిత్రీకరణలో తెలంగాణ సంస్కృతీసంప్రదాయాలను తెలిపే పీరీల పండుగ సన్నివేషాలకు గఫూర్ బాబా పీరీలను వినియోగించినట్లు చెప్పారు. అప్పటి మొక్కును చెల్లించుకునేందుకు ఇక్కడకు వచ్చినట్లు ఆయన తెలిపారు. త్వరలో తెలంగాణ(డెక్కన్ ప్రాంతం) ఔన్నత్యాన్ని నాటి నిజాం నవాబుల కాలం నుంచి రాష్ట్ర ఆవిర్భావం వరకు జరిగిన పోరాటాలు, చరిత్రను అందరికీ తెలిసేలా వెబ్ సిరీస్‌కు రూపకల్పన చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారులు సాధనవేని ప్రభాకర్, లయోల కుమార్, సాదుల సాంబయ్య, ముల్కల్ల శంకర్, ఎగ్గేటి రాజేశ్వర్, ఉప్పులేటి నరేశ్, బియ్యాల ఉపేందర్, ఉప్పులేటి రాజమౌళి, హనుమండ్ల మధూకర్, రాకం సంతోష్, కొండపర్తి సది, ఎర్రవేని రమేశ్, క్రేజీ విజయ్, రాజు, పోలు సంపత్, నీలాల శ్రీనివాస్, ఉడుత సాగర్, ఆర్‌కే సంపత్, అడ్డగురి లక్ష్మణ్, వేల్పుల రమేశ్, అడ్లూరి గిరి, రాయబారపు జనార్దన్, గట్ల సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, డిసెంబర్ 27 : హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 28న జరిగే సీపీఐ(ఏం-ఎల్) న్యూ డెమోక్రసీ రెండు పార్టీల విలీన సభను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి, నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం విలీన సభ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు కళ్యాణ్, సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు వీరయ్య, శ్రీనివాస్, పెంటూ, బాబురావు, హేమంత్, వంశీ, అఖిల్, ప్రదీప్, సమీర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

గుర్తు తెలియని వ్యక్తి మృతి

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 26 : మంచిర్యాల పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో భిక్షాటన చేసే గుర్తు తెలియని వ్యక్తి (50 నుంచి 60 ఏళ్లు) మృతి చెందినట్లు పట్టణ సీఐ ప్రమోద్ రావు శుక్రవారం తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందినట్లు సమాచారం రావడంతో తమ సిబ్బంది అక్కడకు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించినట్లు పేర్కొన్నారు. ఎలాంటి ఆధారాలూ లభించలేదని తెలిపారు. మృతదేహాన్ని ప్రభుత్వ దవాకానలకు తరలించి,య భద్రపర్చినట్లు పేర్కొన్నారు. మృతుడు పసుపు రంగు గళ్ల చొక్కా, నలుపు రంగు షాట్ ధరించి ఉన్నాడని తెలిపారు. మృతుడికి సంబంధించిన వారు ఎవరైనా ఉంటే సీఐ 87126 56534, ఎస్ఐ 93905 60335 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

సర్దార్ బస్తీకి తాగునీరు అందించాలి

కాగజ్‌నగర్, డిసెంబర్ 27 : కాగజ్‌నగర్ పట్టణంలోని సర్దార్‌బస్తీకి సిర్పూర్ పేపర్ మిల్లు యాజమాన్యం తాగునీరు అందించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కోట శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విద్య, వైద్యం, తాగునీరు అందించాల్సిన కనీస బాధ్యత మిల్లు యాజమాన్యంపై ఉన్నదని పేర్కొన్నారు. సమయపాలన లేకుండా తాగునీరు సరఫరా చేస్తుండడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని, ఉదయం 5 నుంచి సాయంత్రం 10 గంటల వరకు తాగునీరు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే మిల్లు గేటు ఎదుట ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

నేడు సోషల్ ఆడిట్

లక్షెట్టిపేట, డిసెంబర్ 27 : లక్షెట్టిపేట ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఉదయం 10 గంటలకు 14వ విడుత సోషల్ అడిట్ (ప్రజావేదిక) నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సరోజ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మంచిర్యాల డీఆర్డీవో కిషన్ హాజరవుతారని పేర్కొన్నారు.

జయప్రదం చేయాలి

కరపత్రాలను విడుదల చేస్తున్న సీపీఎం నాయకులు

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, డిసెంబర్ 27 : సంగారెడ్డి జిల్లాల్లో జనవరి 25వ నుంచి 28వ తేదీ వరకు జరిగే సీపీఎం 4వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దుర్గం దినకర్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేందర్, టీకానంద్, గొడిసెల కార్తిక్, దుర్గం నిఖిల్, జాడి తిరుపతి తదితరులున్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

కాగజ్‌నగర్, డిసెంబర్ 27 : కాగజ్‌నగర్ మండలం బోరిగాం గ్రామ శివారులోని చెట్ల పోదాల్లో రహస్యంగా పేకాట ఆడుతున్న గుర్లె ధర్మయ్య, దుర్గం అనీల్, గుర్లె వినోద్, గొత్రే రమేశ్, చెండే పాలాజీరావును శుక్రవారం అరెస్ట్ చేసినట్లు రూరల్ ఎస్ఐ సందీప్ తెలిపారు. పేక ముక్కలు, రూ.5,500 స్వాధీనం చేసుకున్నటుల పేర్కొన్నారు. విచారణ నిమిత్తం వారిని పోలీస్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.

రజక మహాసభ పోస్టర్ల విడుదల

మహాసభ పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

మంచిర్యాలటౌన్, డిసెంబర్ 27 : తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మూడో మహాసభలకు సంబంధించిన పోస్టర్లను శుక్రవారం మంచిర్యాలలో ఆ సమితి నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆదివారం జనగామలోని ఎన్ఎంఆర్ గార్డెన్‌లో మహాసభ ఉంటుందని, జిల్లాలోని రజకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సంగం లక్ష్మణ్, రాష్ట్ర నాయకులు సంగెపు ఎల్లన్న, తంగళ్లపల్లి తిరుపతి, దొడ్డిపట్ల శంకర్, తడూరి శంకర్, కట్కూరి శ్రీనివాస్, ముప్పు రాయమల్లు, సత్తయ్య, కొమురయ్య, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు .

అంబులెన్స్‌లో ప్రసవం

శిశువును కుటుంబ సభ్యులకు అందిస్తున్న ఈఎంటీ సాయికిరణ్

దహెగాం, డిసెంబర్ 27 : మండలంలోని పీపీరావు కాలనీకి చెందిన సిడాం అంజమ్మ శుక్రవారం 108 అంబులెన్స్‌లో ప్రసవించింది. పండంటి మగశిశువు జన్మనిచ్చింది. అంజమ్మకు పురిటి నొప్పులు రాగానే, ఆశా కార్యకర్త రమ 108కు సమాచారం అందించారు. సిబ్బంది అక్కడికి చేరుకొని బెల్లంపల్లి తీసుకెళ్తున్న క్రమంలో కన్నెపల్లి మండలం ఎల్లారం వద్ద అంజమ్మ ప్రసవించింది. తల్లీబిడ్డలు ఇద్దరూ క్షేమంగా ఉన్నారు. ఈఎంటీ బుర్రి సుదాకర్, పైలెట్ సాయికిరణ్ పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

ఎదులాపురం, డిసెంబర్27: విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని సోషల్ వెల్ఫార్ రెసిడెన్షియల్ బాలికల స్కూల్, కాలేజ్ ప్రిన్సిపాల్ లలితాకుమారి పేర్కొన్నారు. శుక్రవారం రెసిడెన్షియల్‌లో శాంతినగర్ అర్బన్ పీహెచ్‌సీలో వైద్య శిబిరం నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఇఫ్ఫత్ విద్యార్థులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. రక్తన మూనాలు సేకరించి ఇద్దరిని రిమ్స్‌కు రెఫర్ చేశారు. అదే విధంగా ఆరోగ్య పాఠశాలలో భాగంగా క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఇక్కడ శాంతినగర్ పీహెచ్‌సీ సీవో కేమ రాజారెడ్డి, ఎల్టీ భూమయ్య, ఏఎన్ఎం రుక్మిణి, శ్వేత, హెల్త్ సూపర్ వైజర్ పద్మ, ఆశ కార్యకర్త శీరిష, తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338986-All

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, ఫార్మసీ, GNM, నర్సింగ్, B.Ed, B.P.Ed, MBA. Dr. J S అకాడమి (ISO 9001 : 2015 సర్టిఫైడ్). ఫోన్: 8866977112
NT-337306

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
బెల్లంపల్లి: 91827 77671, 91827 77677

మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళి

నమస్తే నెట్‌వర్క్, డిసెంబర్ 27 : మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో శుక్రవారం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. మన్మోహన్ సింగ్ మృతి దేశానికి, తెలంగాణ ప్రజలకు తీరని లోటని పేర్కొన్నారు. ఆయన హయాంలో వివిధ శాఖల్లో తీసుకువచ్చిన మార్పులు, చేపట్టిన సంస్కరణలు, సేవలను కొనియాడారు. పదేళ్లు ప్రధానిగా, ఆర్థికవేత్తగా సమర్థవంతంగా పాలించారని టీబీజీకేఎస్ కేంద్ర కార్యదర్శి పానగంటి సత్తయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాగజ్‌నగర్ పట్టణం సర్‌సిల్క్ కాలనీలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే హరీశ్ బాబు, కాపువాడలో ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండె విఠల్.., వాంకిడిలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహుల్కర్.., మంచిర్యాల పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద డీసీసీ అధ్యక్షురాలు సురేఖ నివాళులర్పించారు.

మందమర్రిలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కాగజ్‌నగర్ :నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌బాబు

హత్యాయత్నం కేసులో నిందితుల అరెస్ట్

వివరాలు వెల్లడించిన బెల్లంపల్లి రూరల్ సీఐ అప్జలుద్దీన్

నిందితుల అరెస్ట్ చూపుతున్న బెల్లంపల్లి రూరల్ సీఐ అప్జలుద్దీన్

తాండూర్ (బెల్లంపల్లి), డిసెంబర్ 27 : హత్యయత్నం కేసులో కాగజ్‌నగర్‌కు చెందిన రమేశ్, బల్లార్షాకు చెందిన మహేశ్, సురేశ్ సముద్రాల, ప్రదీప్ ఋషికేశ్ కుమార్‌ను అరెస్ట్ చేసినట్లు రూరల్ సీఐ అప్జలుద్దీన్ తెలిపారు. రూరల్ సీఐ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. పాత పగలను మనస్సులో పెట్టుకొని పామల పురుషోత్తంను చంపేందుకు కాగజ్‌నగర్‌కు చెందిన పాముల శివసాయి, జాడి శ్యామ్‌రావు పథకం వేశారు. ఈ క్రమంలో కాగజ్‌నగర్‌కు చెందిన రమేశ్, బల్లార్షాకు చెందిన మహేశ్, సురేశ్ సముద్రాల, ప్రదీప్ ఋషికేశ్ కుమార్‌కు రూ. 50వేలు సుపారీ ఇచ్చారు. దీంతో ఈ ఐదుగురు ఈ నెల 24న సాయంత్రం కాగజ్‌నగర్ రైల్వేస్టేషన్ వద్ద పాముల పురుషోత్తం కారును రూ.2,700 కిరాయికి మాట్లాడుకున్నారు. కాగజ్‌నగర్ నుంచి మంచిర్యాలకు బయల్దేరారు. ఈ క్రమంలో అందులో ఒకరు బెల్లంపల్లి శ్రీనిధి హోమ్స్ వద్ద దిగుతానని చెప్పగా, బెల్లంపల్లిలోని పంచముఖి హనుమాన్ విగ్రహం వద్ద యూటర్న్ తీసుకున్నారు. కొంత దూరం వెళ్లగా, తిరుమల హిల్స్ దాటగానే మూత్ర విసర్జన కోసం కారు ఆపాలన్నారు. డ్రైవర్ పురుషోత్తం కారు దిగగానే బండరాళ్లతో దాడిచేశారు. సృహ తప్పి పడిపోవడంతో చనిపోయాడని అనుకున్న నిందితులు అతడి వద్ద ఉన్న రూ.3,500, సెల్‌ఫోన్, కారు తీసుకొని కాగజ్‌నగర్ వైపు వెళ్లిపోయారు. పురుషోత్తం కొడుకు ప్రవీణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టామని సీఐ తెలిపారు. తాండూర్ మండలం మాదారం 3 ఇంక్లైన్‌కు వెళ్లే అడవి మార్గంలో శుక్రవారం నిందితులు ఉన్నారనే సమాచారం మేరకు వారిని పట్టుకున్నామన్నారు. పాముల శివ సాయి, జాడి శ్యామ్‌రావు, రమేశ్, మహేశ్, సురేశ్ సముద్రాల, ప్రదీప్, ఋషికేశ్‌కుమార్‌ను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. నిందితుల నుంచి కారు, 6 సెల్‌ఫోన్లు, రూ.5 వేలు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐలు రమేశ్, మహేందర్, ప్రసాద్ పాల్గొన్నారు. కాగా, నిందితులను చాకచక్యంగా పట్టుకున్న రూరల్ సీఐ అప్జలుద్దీన్, ఎస్ఐలు రమేశ్, మహేందర్, ప్రసాద్, సిబ్బందిని మంచిర్యాల డీసీపీ, బెల్లంపల్లి ఏసీపీ అభినందించారు.

ట్రాక్టర్ డ్రైవర్ మృతికి విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణం

కన్నెపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట కుటుంబ సభ్యుల

కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న సీఐ కుమారస్వామి

కన్నెపల్లి, డిసెంబర్ 27 : కన్నెపల్లి మండలం బొత్తపల్లిలో ట్రాక్టర్‌తో ధమ్ము కొడుతుండగా, 11 కేవీ విద్యుత్ వైర్లు మీదపడి తీవ్రంగా గాయపడ్డ డ్రైవర్ లట్కరి రవి శుక్రవారం మృతిచెందాడు. కాగా, రవి మృతికి విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణమని కుటుంబ సభ్యులు మృతదేహంతో సబ్‌స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. తనకు నాయయం చేయాలని భార్య లలిత ఆవేదన చెందింది. వివరాల్లోకి వెళితే.. ఈ నెల 20న పొలంలో ట్రాక్టర్‌తో ధమ్ము కొట్టే క్రమంలో 11 కేవీ విద్యుత్ వైర్లకు సపోర్టుగా పెట్టిన కర్రలకు తగలడంతో రవిపై పడ్డాయి. దీంతో తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు బెల్లంపల్లి ప్రభుత్వ దవాఖానకు, మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ప్రైవేటు దవాకాకు తీసుకెళ్లారు. వారం పాటు చికిత్స పొందిన రవి, పరిస్థితి విషమించడంతో శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందాడు. పొలాల్లోని విద్యుత్ వైర్లను పర్యవేక్షించాల్సి ఉండగా, పట్టించుకోకపోవడంతోనే ప్రమాదం జరిగిందని పేర్కొనారు. వికలాంగురాలైన లలిత ఆధారం కోల్పోయిందని, ప్రభుత్వ ఉద్యోగం, రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. తాండూర్ సీఐ కుమారస్వామి, కన్నెపల్లి ఎస్ఐ గంగారాం సంఘటనా స్థలానికి చేరుకొని, వారికి నచ్చజెప్పారు. ఆందోళన విరమించి వెళ్లిపోయారు.

మాలలు ఐక్యంగా ఉండాలి

మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు రామ్మూర్తి

మాట్లాడుతున్న జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి

పెంచికల్ పేట్, డిసెంబర్ 27 : రాజకీయ లబ్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు అవలంభిస్తున్న తీరును అంబేద్కర్ ఆశయాలతో మాలలమంతా ఐకమత్యంతో అడ్డుకుందామని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి పిలుపునిచ్చారు. కేంద్రంలో శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులరిపంచారు. అనంతరం మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు, కొండపల్లిలో అంబేద్కర్ జెండా మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. జెండాలను ఆవిష్కరించారు. ఎస్సీ వర్గీకరణ జరిగితే రిజర్వేషన్లు కోల్పోయి, విద్య, ఉద్యోగ అవకాశాలు కోల్పాతామని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో అంబేద్కర్‌ను అవమానించి హోం మంత్రి అమిత్ షా అంతు చూస్తామని హెచ్చరించారు. తప్పు ఒప్పుకొని, అంబేద్కర్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు జూపాక సుధీర్, జాతీయ ఉపాధ్యక్షుడు ముత్తమల పుల్లయ్య, జాతీయ కార్యదర్శి కాసర్ల యాదగిరి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సొగల కిష్టయ్య, పురుషోత్తం, రాష్ట్ర కార్యదర్శి దేవరపల్లి మధుబాబు, జిల్లా అధ్యక్షుడు దుండ్ర శ్రీనివాస్, మండలాధ్యక్షుడు పళ్లెం పురుషోత్తం, రత్నం సుధాకర్, నాగరాజు, ప్రధాన కార్యదర్శి మేకల హన్మంతు, మండల కమిటీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.